గన్నవరం మంచినీటి సరఫరా పథకం
* ఆహ్వానము *
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ జలగం వెంగళరావు ది 20—1—'75 (సోమవారం) ఉ॥ 8-30 గంటలకు గన్నవరంలో సురక్షిత మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన జరిపి, 'కోనాయ చెరువు'పై బహిరంగసభలో ప్రసంగించెదరు. అందరికి ఆహ్వానం. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ప్రార్థన. ఇట్లు,
గన్నవరం (కృష్ణా జిల్లా)
శాస్త్రి వెంకటేశ్వరరావు, సర్పంచ్

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ** Regd No. H/V/3/4
విశాలాంధ్ర
నం6850
సంపుటి 24 సంచిక 281
విజయవాడ 19—1—75 ఆదివారం
6 పేజీలు 25 పైసలు

బెంగాల్ కెమికల్స్
బి. ఎస్. పరశురామ్ & కో.
హైదరాబాద్. ఎ.పి.

ఇదీలోకం

సి. డి. కాదులవారి కీనెలలో బియ్యం కోటాగూడా పెంచినట్లు పేపర్లో రోజూ పడుతుంటే, నువ్వసలు బియ్యమే రాలేదంటా వేంటయ్యా?

63 మంది అజ్ఞాతనాగాల పట్టివేత

కలకత్తా, జనవరి 18

చైనా వెళుతున్న అజ్ఞాత నాగాలను భద్రతా దళాలు చుట్టుముట్టి 4 గురు యువతులతోసహా 63 మందిని పట్టివేశారు. ఈ ఘర్షణలో మరో ముగ్గురు మృతిచెందారు.

కహిరి ప్రాంతంలో భద్రతా దళాలకు, అజ్ఞాతనాగాలకు జరిగినఘర్షణలో వారు పట్టుబడ్డారు. పట్టుబడినవారిలో అజ్ఞాతనాగాల 'లెప్టినెంటు' మరో 17 సంవత్సరాల యువకుడు కూడా వున్నారు.

శాల్యుట్‌లో ప్రయోగాలు

మాస్కో, జనవరి 17

వ్యోమగాములు అలెక్సీ గుబరేవ్, జార్జి గ్రెచ్‌కోలు నేడు శాల్యుట్-4 లో వివిధ వైద్య, శారీరకప్రయోగాలు నిర్వహించారు. సోవియట్‌శాస్త్రవేత్తలు 6 రోజులక్రితం శాల్యుట్‌ను ప్రయోగించారు.

రోదసీ కేంద్రంలో మొక్కలను పెంచడానికి అనువైన పరిస్థితులను వారు పరిశీలించారు.

వ్యోమగాములు [illegible] స్కోప్‌ను, తిరిగే వేదికను, ఎలెక్ట్రిక్ మజిల్ స్టిములేటర్‌ను ఉపయోగించి అనేక శారీరక విన్యాసాలు నిర్వహించారు.

ప్రయోగాల అనంతరం వ్యోమగాములు కులాసాగా వున్నారని టాస్ తెలిపింది.

గతరాత్రి నుంచి వారు "ఫిలిన్" టెలిస్కోపు సహాయంతో అనేక ఖగోళ శాస్త్ర పరిశోధనలు ప్రారంభించారు.

నక్షత్ర మండలంలో కొంత సృష్టి పూర్వోత్తరాలను పరిశీలించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 3 వాయిదాల డి.ఎ. చెల్లింపు

— ప్రభుత్వ అంగీకారం?

న్యూఢిల్లీ, జనవరి 18

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు బకాయి పడివున్న మూడు వాయిదాల కరువు భత్యాన్ని చెల్లించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

జనవరి 1 నుండి దీన్ని చెల్లిస్తారు. దీంతో జీవనవ్యయ సూచికలో 272 పాయింట్లవరకు పరిహారించబడుతుంది.

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేటి సాయంత్రం ఇక్కడ కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో ఈ నిర్ణయం తెలుపబడింది.

16 మంది సభ్యులుగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రతినిధివర్గం శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ఎం. పి., శ్రీ ఎస్. మధుసూదన్ నాయకత్వాన ఈ చర్చల్లో పాల్గొన్నది.

ఈ నిర్ణయంపై అధికార ప్రకటన ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తమ విదేశీ పర్యటన నుండి తిరిగి రాగానే జరుగుతుందని, సమాఖ్య ఉపాధ్యక్షులైన శ్రీ మధుసూదన్ యు.ఎన్.ఐ కి తెలిపారు. అయితే ఈ ప్రకటన త్వరలోనే జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రభుత్వం ఈ ఒప్పందంస్పష్టం [illegible] కేంద్ర ప్రభుత్వోద్యోగులు తమ ఆందోళనను విరమించారని శ్రీ మధుసూదన్ తెలిపారు.

1974 జూన్ 1, 1974 జూలై 1, 1974 సెప్టెంబరు 1 తేదీనుండి చెల్లించవలసిన బకాయీలు చెల్లించడంలో జాప్యంవల్ల ఉద్యోగులకు వచ్చేగూడే బకాయీల మొత్తాన్ని ఆరుమాసాల వాయిదాలతో అంటే 1975 జూన్ వరకు ఆయా ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌లో జమ చేస్తారు. ఈ మొత్తాన్ని యీ కాలంలో తీసుకోవడం సాధ్యపడదు.

డి. ఎ. పెరుగుదలకు రొక్కంగాచెల్లింపు 1975 జనవరి వేతనంతోపాటు [illegible] అయితే ఇందులో 50 శాతం నిర్బంధపొదుపు నిధిలో వుంచి చెల్లించబడుతుంది.

హాలి వార్తలు

న్యూఢిల్లీ, జనవరి 17

కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయీస్ అసోసియేషన్స్ అధ్యక్షులు శ్రీ యస్. మధుసూదన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్స్ ఎంప్లాయీస్‌కు చెందిన శ్రీ ఓ. పి. గుప్తా నేటి రాత్రి కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రాంను కలుసుకొన్నారు.

రెండువారాలనుంచి జరుగుతున్న తమ ఆందోళన పరిష్కారానికై వారు ఆయన్ని కలుసుకొన్నారు.

[illegible] సమస్యలను సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని, పరిష్కారానికై అవసరమైన విధానాలను [illegible] రేపు ఉదయం 11-30 గంటలకు ఏర్పాటు చేస్తానని శ్రీ జగజీవన్‌రాం హామీ యిచ్చినట్లు తెలియవచ్చింది.

శ్రీమతి గాంధి బాగ్దాద్ రాక

బాగ్దాద్, జనవరి 18

ఇరాక్‌లో నాలుగురోజులపాటు అధికార పర్యటన జరిపేందుకు భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడకు చేరుకున్నారు.

శ్రీమతి గాంధీకి బాగ్దాద్ విమానాశ్రయంలో స్వాగతం చెప్పేందుకు ఇరాక్ విప్లవమండలి ఉపాధ్యక్షులు సదాం హుస్సేన్ ఇతర మంత్రులు, దౌత్యాధికారులు వచ్చారు.

ఢిల్లీ నుంచి బయలుదేరడానికి ముందు పాలం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ మనకు అత్యంత సన్నిహిత సంబంధాలున్న మన మిత్రదేశంలో పర్యటించబోతున్నానని ఆమె చెప్పారు.

ఈ పర్యటన ఉభయదేశాల సంబంధాలను మరింత పటిష్టం చేయడానికి ఉపకరిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఆమె బయలుదేరుతున్న సందర్భంగా ఉపరాష్ట్రపతి జెట్టి, రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు విమానాశ్రయానికి వచ్చారు.

బొగ్గుద్వారా రక్తశుద్ధి

న్యూఢిల్లీ, జనవరి 18

మూత్రపిండాల వ్యాధిపూరితమైన నెత్తురును బొగ్గుద్వారా వడపోసి శుద్ధి చేసే పద్ధతిని [illegible]లోని ఒక ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించారు.

ఈ పద్ధతి ద్వారా రక్షించబడ్డ కొద్దిమంది రోగులలో ఒక డాక్టరు కూడా వున్నారు. ఆయన 167 [illegible] మాత్రలతో సగం బాటిల్ [illegible] పుచ్చుకున్నారు.



శుక్రవారంనాడు విజయవాడలో 'భవానీసేన్‌నగర్' నిర్మాణ ప్రారంభోత్సవ సందర్భంగా మృతివీరుల స్థూపానికి శంకుస్థాపన చేస్తున్న శ్రీ నీలం రాజశేఖరరెడ్డి: మహాసభ స్థలి "అలెండీ హాల్" నిర్మాణ దృశ్యాలు

చైనా ప్రధానిగా తిరిగి చౌ-ఎన్-లై

పీపుల్స్ కాంగ్రెస్ ఎన్నిక

టోక్యో, జనవరి 18

చైనా జాతీయ పీపుల్స్ కాంగ్రెసు (పార్లమెంట్) చౌ-ఎన్-లైను తిరిగి ప్రధానమంత్రిగా ఎన్నుకున్నది.

నిన్న పెకింగ్‌లో ముగిసిన కాంగ్రెసు సమావేశం యీ ఎన్నిక చేసింది.

విదేశాంగ మంత్రిగా చియావో కువాన్ హువా నియామకాన్ని కాంగ్రెసు ధృవీకరించింది.

టెంగ్ సియావో పింగ్‌తోపాటు 12 మంది ఉప ప్రధానులను ఎన్నుకున్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు, చాంగ్ చున్ చియావో కూడా వున్నారు.

చైనా రాజ్యాంగానికి సంబంధించిన ముసాయిదాను కాంగ్రెసు ఆమోదించింది.

అమెరికా అణుజలాంతర్గామి సంచలనం

టోకియో, జనవరి 18

అమెరికా అణు జలాంతర్గామి 'హాడక్' నేడు జపాన్ రేవు ఎకోసుకా నుంచి గుట్టు తెలియని స్థలానికి బయలుదేరిందని టాస్ తెలిపింది. జపాన్ దినపత్రిక వార్తనుటంకిస్తూ టాస్ ఈ విషయం తెలిపింది.

"హాడక్" గత మంగళవారం ఎకోసుకా రేవు చేరుకున్నది. మూడు వారాలపాటు యిక్కడే నిలువవలసిన జలాంతర్గామి అప్పుడే ఎక్కడికి ఎందుకు బయలుదేరిందీ వెల్లడించడానికి అమెరికా నౌకాదళ అధికార్లు నిరాకరించారు.

రషిదోవ్ నాయకత్వాన సోవియట్ ప్రతినిధులు

సౌహార్ద్ర ప్రతినిధివర్గాల వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 18

విజయవాడలో జరుగనున్న భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభలకు హాజరయ్యే సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గానికి పొలిట్ బ్యూరో కాండిడేట్ సభ్యులు, ఉజ్బెకిస్తాన్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి షరఫ్ రషిదోవ్ నాయకత్వం వహిస్తారు. ఆయన సుప్రసిద్ధ రచయిత కూడా.

'కాశ్మీర్ గీతం' అనే పెద్ద కవితతో సహా భారత ఇతివృత్తాలతో అనేక కవితలు, కథానికలు రచించారు. ఆయన ప్రముఖ జర్నలిస్టుకూడా. "కిజిల్ ఉజ్బెకిస్తాన్" అనే దిన పత్రిక సంపాదకులుగా పని చేశారు. ఆయన ప్రస్తుతం సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ సభ్యులు. లెనిన్ [illegible] అవార్డు పొందారు.

సోవియట్ ప్రతినిధివర్గంలో ఈ క్రింది సభ్యులున్నారు:

అఖాస్ అఫనాసియెవ్ కొందారెంకో (సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు సుప్రీమ్ సోవియట్ సభ్యులు) విక్టర్ ఫెడరోవిచ్ దొబ్రిక్ (సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్‌కమిటీ సభ్యులు సుప్రీమ్ సోవియట్ సభ్యులు) ఇవాషిన్ [illegible] (సోవియట్ కమ్యూనిస్టు పార్టీ విభాగం ఉపాధిపతి) విక్టర్ పావ్‌లోవిచ్ యుకునిన్ (సోవియట్ ప్రతినిధివర్గ కార్యదర్శి)

జెకోస్లోవేకియా ప్రతినిధివర్గం

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభకు హాజరౌతున్న జెకోస్లొవేకియా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గానికి ఆంటోనిన్ కాపెక్ నాయకత్వం వహిస్తారు. ఆ ప్రతినిధివర్గంలో మరో ఇద్దరు సభ్యులున్నారు.

హంగరీ ప్రతినిధివర్గం

హంగేరి సోషలిస్టు వర్కర్స్‌పార్టీ ప్రతినిధివర్గానికి [illegible] నాయకత్వం వహిస్తారు. ఆయన పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు.

పోలెండు

పోలిష్ యునైటెడ్ వర్కర్స్ పార్టీ ప్రతినిధివర్గానికి స్టానిస్లావ్ కనియా నాయకత్వం వహిస్తారు. ఆయన పొలిట్‌బ్యూరో డిప్యూటీ సభ్యులు.

జి. డి. ఆర్.

జర్మన్ సోషలిస్టు యూనిటీపార్టీ ప్రతినిధి వర్గానికి వెర్నర్ [illegible] నాయకత్వం వహిస్తారు. ఆయన పార్టీ పొలిట్ బ్యూరో కాండిడేట్ సభ్యులు, సెంట్రల్ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు.

యుగోస్లావియా

యుగోస్లావియా కమ్యూనిస్టు లీగ్ ప్రతినిధివర్గానికి పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు [illegible] నాయకత్వం వహిస్తారు.

మంగోలియా

మంగోలియా నుంచి సెంట్రల్ కమిటీ సభ్యులు, వారి ఇంటర్నేషనల్ అధిపతి దాగు సరేన్ హాజరవుతారు.

బ్రిటన్, జోర్డాన్, ఇరాక్ లు

గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు [illegible], జోర్డాన్ నుంచి కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు అరబీ అవద్, ఇరాక్ నుంచి సెంట్రల్ కమిటీ సభ్యులు [illegible] 10 వ మహాసభలకు హాజరు కానున్నారు.

(పి. యస్. యస్)

అరాఫత్‌కు సాదత్ ఆహ్వానం

కైరోలో చర్చలకు

కైరో జనవరి 18

పశ్చిమాసియా [illegible] చర్చలు జరపడానికి ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ [illegible] పాలస్తీనా విముక్తి సంస్థ నాయకుడు యాసిర్ అరాఫత్‌ను కైరోకు ఆహ్వానించారని పాలస్తీనా వర్గాలు వెల్లడించాయి.

ఇక్కడి పాలస్తీనా విముక్తి సంస్థ ప్రతినిధి ద్వారా అరాఫత్‌కు ఆహ్వానం అందజేశారన్నారు.

ఇరాన్, ఇరాక్ చర్చలు

సరిహద్దు వివాదాలపై

ఇస్తాంబుల్, జనవరి 17

ఇరాన్, ఇరాక్ సరిహద్దు వివాదంపై నేడు ఆ రెండు దేశాల విదేశాంగ మంత్రులు చర్చలు ప్రారంభించారు.

ఉమ్మడి సమస్యల పరిష్కారానికై చర్చలు ప్రారంభించినట్లు ప్రకటించడం జరిగింది.

మిత్ర దేశమైన టర్కీలో [illegible] ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అలి ఖలత్‌బరి వెల్లడించారు.

కాని, ఇరాక్ విదేశాంగ మంత్రి [illegible] చర్చలు జరుగుతున్నట్లు తెలిపారు.

ఇరాక్, ఇరాన్‌ల మధ్య సరిహద్దు సమస్యలున్నాయి. ఇరాక్‌లోని కుర్దిష్ తిరుగుబాటుదార్లకు ఇరాన్ సహాయం చేస్తున్నట్లు ఇరాక్ ఆరోపిస్తుంది.

లావోస్‌లో హిప్పీ వ్యతిరేక చట్టం

వియంటియాన్, జనవరి 18

లావోస్ ప్రభుత్వం హిప్పీ వ్యతిరేక చట్టాన్ని రూపొందించింది.

లావోస్ సంస్కృతి, సంప్రదాయాలకు హిప్పీ జీవన విధానం హాని కలిగిస్తుందని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

లావోస్‌లోకి రావడానికి వీసాలు కోరే వ్యక్తి విదేశాల్లోని తన రాయబారి [illegible] ప్రతినిధి చెప్పారు.

యువతుల డ్రస్సుపై ఆంక్షలు

దారెస్సలాం, జనవరి 18

యువతులు బస్సుల్లో మైక్రోల్లో ప్రయాణించే [illegible] కనబడే విధంగా [illegible] పాలక పార్టీ టాంగనికా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ఆంక్షలు ప్రకటించింది.

ప్రభుత్వ దిన పత్రికలో ఈ విషయం ప్రచురించారు.

మోకాళ్ళు కనబడే విధంగా పొట్టి గౌన్లు వేసుకున్న 39 మంది యువతులను పాలీసుదళం (మిలీషియా) అరెస్టుచేసిందని ఆ పత్రిక తెలిపింది.

ప్రత్యామ్నాయ సాంకేతిక పద్ధతులు

శ్రీ సేత్నా సూచన

పూనా, జనవరి 18

ఇక్కడి సాంఘిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా లేని పాశ్చాత్య సాంకేతిక పద్ధతులను అనుకరించడం తగదని అణు శక్తి కమిషన్ అధ్యక్షులు డాక్టర్ సేత్నా నేడిక్కడ అన్నారు.

పూనా యూనివర్సిటీ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విధంగా సూచించారు.

పశ్చిమ దేశాల సాంకేతిక పద్ధతులను [illegible] ఇక్కడి పరిస్థితులకు అనుగుణమైన సాంకేతిక పద్ధతులను ప్రత్యామ్నాయంగా రూపొందించుకోవడం [illegible] ఆయన సూచించారు.

పశ్చిమదేశాల సాంకేతిక పద్ధతులను [illegible]

[illegible] సాంకేతిక పద్ధతులు, [illegible] భౌతిక పరిస్థితులు, [illegible] సాంకేతిక విధానాలు [illegible] కోరగా [illegible].

ఏదిఏమైనా భారత పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ సాంకేతిక పద్ధతుల [illegible] రూపొందించుకోవటం అవసరమని శ్రీ సేత్నా సూచించారు.

శ్రీ రాజేశ్వరరావు విజయవాడ రాక

[illegible], జనవరి 18

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు పార్టీ 10 వ మహాసభ సందర్భంగా [illegible] నేటి ఉదయం [illegible].

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యస్. [illegible], శాసనమండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు, ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు [illegible], శ్రీ యం. వి. యస్. [illegible], ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ఆయనకు స్వాగతం చెప్పారు.

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

[illegible], జనవరి 18

అత్యవసర వస్తువుల ధరవరలపై వారం వారం రిపోర్టు, రెండువారాలకో సారి నివేదిక పంపవలసిందిగా కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది.

అత్యవసర వస్తువుల పంపిణీలో రాష్ట్రాలకు సహాయం అందచేసేందుకు అవసరమైన మార్కెట్ వివరాలను సేకరించడానికి కేంద్రం ఈ విధంగా ఆదేశించింది.

ఆహార ధాన్యాలు, [illegible], వస్త్రాలు, వనస్పతి, సబ్బులు, మందులు, కిరోసిన్ వగైరా 17 వస్తువులను కేంద్రం అత్యవసర వస్తువులుగా పేర్కొన్నది.

చిన భీమనపల్లి రిజర్వాయర్ స్కీం

మంత్రిచే శంకుస్థాపన

రాజమండ్రి, జనవరి 18

రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ [illegible] నిన్న ఇక్కడికి 24 మైళ్ళ దూరంలోని చిన భీమనపల్లి రిజర్వాయర్ స్కీము నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

[illegible] జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్. తిరుపతిరావు శంకుస్థాపనోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఈ రిజర్వాయరు స్కీము నిర్మాణానికి రూ. 2 లక్షలు ఖర్చవుతుందని ధవళేశ్వరం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ [illegible] మాట్లాడుతూ తెలిపారు.

అన్ని మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను పూర్తి చేయడానికి రాష్ట్రప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమై వున్నదని మంత్రి శ్రీ [illegible] అన్నారు.

ప్రధాన రేవులలో నౌకా రవాణా స్తంభన

కార్మిక సమ్మెపై శనివారం రాత్రి చర్చలు ప్రారంభమయ్యే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 18

దేశవ్యాపితంగా ఎనిమిది ప్రధాన రేవుల్లో కార్మికుల సమ్మె ఫలితంగా మొత్తం రవాణా స్తంభించిపోయింది.

సమ్మె ఫలితంగా రోజుకు కోటి రూపాయల మేరకు నష్టం వస్తుందని అధికార ప్రతినిధి తెలిపారు.

నిర్వహణా వ్యయమే రు. 20 లక్షల మేరకు నష్టమవుతుందని ప్రతినిధి అన్నారు. వివిధ రేవుల్లో వున్న 191 నౌకలకు డెమరేజ్ క్రింద ఇంకో సుమారు 30 లక్షలు చెల్లించవలసి వుంటుంది.

కలకత్తా, బొంబాయి, కొచ్చిన్, మద్రాసులలో సమ్మె చేస్తున్న కార్మికులు పిక్కెటింగ్ జరుపుతున్న కార్మికులను బెదిరిస్తున్న దృష్ట్యా అటువంటి కార్యకలాపాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించినట్లు ప్రతినిధి చెప్పారు.

కలకత్తాలో ఆహారధాన్యాలను దించటాన్ని 900 మంది ప్రాంతీయ సైనికులు ప్రారంభించారు. అలాగే 280 మంది ప్రాంతీయ సైనికులు బొంబాయి రేవులో అత్యవసర సర్వీసులు నిర్వహిస్తున్నారని యీ ప్రతినిధి అన్నారు.

ఈరోజు ఒక నౌకనుండి ఆహార ధాన్యాలను దించటం జరిగిందని, రేపు మరో రెండింటి నుండి దించటం జరుగుతుందని ప్రతినిధి తెలిపారు.

ప్రధాన రేవులలోని కీలక ప్రాంతాలను సైనికులు, నావికులు రక్షిస్తున్నారని ప్రతినిధి అన్నారు.

శ్రీ భద్రం ఢిల్లీ పయనం

విశాఖపట్నం జనవరి 17

వాటర్‌ఫ్రంట్ వర్కర్సు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యం. వి. భద్రం నేడిక్కడ నుండి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

రేవు కార్మికుల సమ్మెపై ప్రభుత్వంతో చర్చలు యీరోజు రాత్రికి ప్రారంభం కావచ్చునని భావిస్తున్నారు.

కులకర్ణి ప్రభృతుల ఢిల్లీ పయనం

బొంబాయి, జనవరి 18

ఆల్ ఇండియా పోర్టు అండ్ డాక్ వర్కర్సు ఫెడరేషన్ నాయకులు శ్రేయుతులు ఎస్. ఆర్. కులకర్ణి, మనోహర్ కొట్వాల్, డా. శాంతిపటేల్ రేవు కార్మికుల సమ్మె పరిష్కారానికై ప్రభుత్వంతో చర్చలు జరపడానికై నేటి సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళుతున్నారు.

కేంద్ర రవాణా నౌకా శాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ ఆహ్వానాన్ని పురస్కరించుకొని వారు ఢిల్లీ వెళుతున్నట్లు ఫెడరేషన్ ప్రతినిధి ఒకరు తెల్పారు.

కలకత్తా, మద్రాస్, గదితర రేవులకు సంబంధించిన ఫెడరేషన్ నాయకులు కూడా ఢిల్లీ రానున్నారని ఆ ప్రతినిధి తెలిపారు.

మీకు మధురానుభూతి నందించే నేటి ఉత్తమ చిత్రం!...



నిప్పులో గుడ్డ చుట్టినంతమాత్రాన ఎంతసేపు తెలియకుండా వుంటుంది? ఏదయినా తెలియనంతవరకే బాధ.. తెలిస్తే ఎంతో ఆనందంగా వుంటుంది..
ఎవరికివారే యమునాతీరే!
దాసరి నారాయణరావు డి. కుమార్

నిర్యాణము

మా తండ్రిగారైన

శ్రీ యెర్నేని వెంకటేశ్వరరావుగారు



ది 11-1-1975 వ తేదీన దివంగతులైనారని తెలియజేయుటకు చింతించుచున్నాము.

పెద్ద కర్మ 20-1-1975 సోమవారంనాడు ముసినేపల్లి గ్రామంలో మా స్వగృహమందు జరుపబడును.

ఇట్లు,
కుమారులు: యెర్నేని ఉమాప్రసాద్.
,, లక్ష్మణప్రసాద్,
,, గురుప్రసాద్,
,, రామచంద్రప్రసాద్,
,, [illegible].
కుమార్తె: దుక్కిపాటి పద్మజ.

బంధువులకు ప్రత్యేకముగా తెలియజేయలేకపోతిన్నందుకు విచారిస్తున్నాము.

భరణీగార్డెన్స్
మద్రాసు
19-1-75
అభిమాన ప్రేక్షకులకు...
నా నమస్కారాలు!
ఇంతవరకు నేనెన్నో చిత్రాల్లో నటించాను. ప్రతి చిత్రంలోను, ప్రతి పాత్రలోను ఏదో ఒక ప్రత్యేకతను కనబరచి మీ అందరి ఆదరాభిమానాల్ని పొందగలిగాను. ఈనెల 23న తేదీన విడుదల కానున్న [illegible] 'పండంటి సంసారం' చిత్రంలో రెండు రకాల మనస్తత్వాలను ఒకే పాత్రలో చూపి మెప్పించవలసిన ఒక ఇల్లాలి పాత్ర నాది.
నేటి నాగరికతా సమాజంలో ఉన్నత కుటుంబానికి చెందిన ఇల్లాలికిగల బాధ్యతలు, హక్కులు కాదు జీవితంలో అత్యంత ముఖ్యమైనవిగా నేను భావిస్తాను. తన జీవితంలో వెన్నెలలు పండించుకుంటూ, ఎదుటివారి జీవితంలో పువ్వులు పూయించినప్పుడే స్త్రీ జన్మకు సార్థకత!
సంసారంలో-భర్త తన బాధ్యతల్ని నిర్వహించలేనప్పుడు అతని బాధ్యతలతో పాటు, సర్వాధికారాన్ని చేపట్టగలిగి ఆ సంసారాన్ని స్వర్గధామం చేసుకునే హక్కు ప్రతి ఇల్లాలికీ ఉండాలి. అటువంటి గురుతరమైన బాధ్యత స్వీకరించినప్పుడు అయినవాళ్ళు, కానివాళ్ళు కూడా స్వార్థంతో అడుగడుగునా ఆటంకపరిచేవారు- అపనిందలు వేసేవాడు- అవమానించేవాడు ఉంటారు. వీటన్నిటినీ తట్టుకుని అనుకున్న మంచిని సాధించినప్పుడే అది 'పండంటిసంసారం' అవుతుంది.
అటువంటి గృహిణి పాత్రకు నేనెంతవరకు న్యాయం చేకూర్చానో జనవరి 23న విడుదలవుతున్న 'పండంటి సంసారం' చిత్రం చూసి మీరే చెప్పండి!
ఇట్లు
భానుమతీరామకృష్ణ

విశాలాంధ్ర

1975 జనవరి 19 ఆదివారం

వ్యవసాయరంగం: వనర్ల సమీకరణ

ప్రణాళికా పథకాలకు పెట్టుబడుల నిమిత్తం వనర్ల సమీకరణ విషయం ప్రసక్తి వచ్చినప్పుడల్లా వ్యవసాయ రంగంలో దీనికి సంబంధించి తగినంత కృషి జరగ లేదనేది ప్రముఖంగా చర్చనీయాంశ మవుతోంది. గత నాలుగు ప్రణాళికల్లో ఈ రంగంపై పెట్టుబడిగా పెట్టిన మొత్తాల దృష్ట్యా చూచినా, ప్రస్తుతానికి ఈ రంగంలో ఉత్పత్తి సంపదలో [illegible] ప్రభుత్వానికి తిరిగి వస్తున్న మొత్తాన్ని బట్టి చూచినా (ఇది 1 శాతం కన్నా తక్కువ అని ప్రణాళికా సంఘం వారి తాజా అంచనా) ఈ రంగంలోని మిగులును ప్రణాళికా పథకాల పెట్టుబడులకు సమీకరించవలసిన అవసరమెంతో వుందనేది నిర్వివాదాంశం.

ఈ సమస్యపై జాతీయ అభివృద్ధిమండలి ప్రణాళికా సంఘం, ముఖ్యమంత్రుల సమావేశ స్థాయిల్లో అనేకసార్లు చర్చలు జరిగాయి. ఈ విషయాన్ని కూలంకషంగా పరిశీలించి తగిన సూచనలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త డా॥ కె. యన్. రాజ్ అధ్యక్షతన నిపుణుల సంఘాన్ని నియమించింది. ఈ సంఘం కొన్ని ముఖ్యమైన సిఫారసులను చేసింది. వ్యవసాయరంగంలో యిటీవలి అనేక పరిణామాల మూలంగా తలెత్తిన సంపన్నవర్గాల నుండి వనర్ల సమీకరణకు వ్యవసాయ కమతాలపై పన్ను వేయాలనేది అందులో ఒకటి. ఈ సంఘం సిఫారసుల ప్రాతిపదికపై వ్యవసాయరంగంనుండి వనర్లు సమీకరించే ప్రధాన బాధ్యత కలిగిన రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించింది. గత మే నెలలో ముఖ్యమంత్రుల సమావేశంలో అప్పటి ఆర్థికమంత్రి శ్రీ చావన్ ఐదవ ప్రణాళికా కాలంలో ఈ విషయమై రాష్ట్రాలు నిర్దిష్టమైన చర్యలు తీసుకొంటే తప్ప వాటి లోటును భర్తీచేయడం అసాధ్యమని యిందులో విఫలమైన రాష్ట్రాలు కేంద్ర సాయంకై ఎదురుచూడటం తగదని చెప్పారు. అయినా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో తగినంతగా కదలకపోవడం ప్రణాళికా సంఘానికి ఆందోళన కలిగిస్తున్నట్లు వార్తలొచ్చాయి.

1974-75 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంపై కొత్త పన్నులు విధించడంద్వారా ఆ వార్షిక ప్రణాళిక మొదట్లో లక్ష్యంగా పెట్టుకొన్న రు. 27 కోట్ల అదనపు వనర్ల సేకరణకుగాను రు. 350 కోట్ల వరకు పెంపుదల సాధించవచ్చునని ప్రణాళికా సంఘం యిప్పుడు అంచనా వేస్తున్నది. అందువల్ల ముందు అంచనావేసిన రాష్ట్రాల ప్రణాళికాలోటు రు. 300కోట్లు భర్తీఅయిపరిస్థితికొంత మెరుగైనదనే అభిప్రాయంతో కూడా వారున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలు వ్యవసాయరంగంలో అదనపు వనర్ల సమీకరణకు తీసుకొన్న చర్యలు మాత్రం రాజ్ సంఘం సిఫారసుల ప్రాతిపదికపైగాక సాంప్రదాయకంగా వస్తున్న నీటి తీరువా హెచ్చింపు, విద్యుత్ రేటు భూమి శిస్తు పెంపు వాణిజ్య పంటలపై సెస్సుల వంటి పాత పద్ధతుల్లోనే తీసుకొన్న వాస్తవాన్ని ప్రణాళికా సంఘం గుర్తించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. [illegible] ప్రాతిపదికపై సంపన్నవర్గాల నుండి అదనపు వనర్ల సమీకరణ రాజ్ సంఘం సిఫారసుల్లోని ప్రాతిపదిక [illegible] పెద్ద తేడా లేకుండా అందరిపై అదనపు భారాన్ని మోపే [illegible] పై చర్యలు మూలాల [illegible] విఘాతం కలిగించవచ్చని ప్రణాళికా సంఘంగుర్తిస్తుందా?

రిజర్వు పోలీసు ఘాతుక పాలన

అర్జునపల్లి, అడుసూరు, కమలాయపల్లిలలో

జనగామ, జనవరి 15

[illegible] కమలాయపల్లి [illegible] అర్జున్‌పల్లి, అడుసూరు గ్రామాలలో [illegible]

[illegible]

[illegible] శ్రీ [illegible] శ్రీకృష్ణలు [illegible]

[illegible]

బహిరంగసభ [illegible] ఈ బహిరంగ సభలో గరికకుంట, కమలాయపల్లి, అర్జున్ పల్లి, అడుసూరు, ముస్తాల, గరికకుంట, [illegible]పురం, నాగాపురి, ముస్తాల, [illegible] తదితర గ్రామాలనుండి వచ్చిన ప్రజానీకం పాల్గొన్నది. ఊరేగింపు అనంతరం జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు ఆదుర్తి రామచంద్రారెడ్డి, తిగల సత్యనారాయణ, (వరంగల్‌జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి), శ్రీ మోహన్‌రావు (జిల్లా రైతు సంఘం కార్యదర్శి) గురించి మాట్లాడారు. రైతు, వ్యవసాయ కూలి సంఘాలలో ప్రజానీకం సంఘటిత శక్తితో తమ హక్కులను సాధించుటకు కృషి చెయ్యాలని వారు కోరారు.

పుదుచ్చేరిలో పంటలపై పన్ను

[illegible], జనవరి 17

[illegible]

“భవానీసేన్ నగర్” నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆహ్వానసంఘ ప్రముఖుల్లో కొందరు (ఎడమనుండి) శ్రీయుతులు దాసరి నాగభూషణరావు, కాట్రగడ్డ నారాయణరావు, డా॥ సి. యల్. రాయుడు, తమ్మారెడ్డి సత్యనారాయణ, రాజశేఖరరెడ్డి, గుజ్జుల యల్లమందారెడ్డి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, యం. వి. యస్. కపర్ది.

భవానీసేన్ నగర్ నిర్మాణానికి శ్రీ రాజశేఖర్ ప్రారంభోత్సవం

విజయవాడ, జనవరి 17

అభివృద్ధి నిరోధక శక్తుల దాడిని తిప్పికొట్టేందుకుగాను ప్రజా ప్రాతిపదికపై వామపక్ష ప్రజాతంత్ర శక్తుల సంఘటనను నిర్మించే కార్యక్రమాన్ని కమ్యూనిస్టుపార్టీ రూపొందిస్తుందని కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ రాజశేఖర్ ఉద్ఘాటించారు.

మున్సిపల్ స్టేడియం(గ్రౌండ్స్)లో కమ్యూనిస్టు పార్టీ అఖిల భారత 10 వ మహాసభకుగాను నిర్మించే భవానీసేన్ నగర్ నిర్మాణానికి ఆయన నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవ సభకు ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు డాక్టరు రాజబహదూర్ గౌడ్, శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి, శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ సి యల్. రాయుడు, శ్రీమతి గుజ్జుల సరళాదేవి, ప్రధాన కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, కార్యదర్శి శ్రీ యం. వి. యస్. కపర్దిలు వేదిక నలంకరించారు.

అంతకుముందు ఆయన భవానీసేన్ నగర్ ప్రవేశంవద్ద మహాసభ సందర్భంగా ప్రత్యేకంగా నిర్మించే మృతవీరులస్థూపానికి శంకుస్థాపన చేశారు. భవానీసేన్ నగర్ అన్న పేరుగల బోర్డును ఆవిష్కరించారు.

అనంతరం స్టేడియం మేడపై జరిగిన సమావేశంలో శ్రీ రాజశేఖర్ ప్రసంగిస్తూ మహాసభలో జాతీయ రాజకీయ పరిస్థితిపై కొచ్చిన్ మహాసభ అనంతరం ముఖ్యమైన పరిణామాలపై సవివరమైన చర్చ జరుగుతుందని వెల్లడించారు.

14 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు పార్టీ ఆరవ మహాసభ విజయవాడలోనే జరిగిందని, ఇపుడు చారిత్రాత్మకమైన 10వ మహాసభ జరుగబోతున్నదని వివరించారు.

ఈ 14 ఏళ్ళలో జరిగిన అంతర్జాతీయ పరిణామాలు వివరిస్తూ కొత్తగా విముక్తి చెందిన దేశాలు ఒక శక్తిగా రూపొందాయని ఐక్యరాజ్య సమితి ఓటింగ్‌లో కూడా ఆ ప్రభావం పడిందని సోషలిస్టు శిబిరం అన్ని రంగాలలోను విజయాలు సాధిస్తోందని ఆయన తెలిపారు.

భారతదేశంలో కూడా ప్రధానమైన మార్పులు వచ్చాయని తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర శక్తులు చీలి ఉండటం అత్యంత ప్రమాదకరమని కాంగ్రెసుతో సహా అన్ని పార్టీల వెనుకనున్న ప్రజాతంత్ర ప్రజానీకాన్ని సమీకరించడం అత్యవసరమన్న వాస్తవాన్ని ఆరవ మహాసభలోనే పార్టీ మొదటిసారిగా గుర్తించిందని ఆయన చెప్పారు.

పదవ మహాసభ చేసే అత్యంత మౌలికమైన విధానాల ప్రాతిపదికగా కమ్యూనిస్టుపార్టీ ముందుకు పోతున్నదని ఆయన వివరించారు.

ఈనాడు దేశంలో నిర్మాణ శక్తిగల ఏకైక ప్రధాన వామపక్ష శక్తి కమ్యూనిస్టు పార్టీయేనని సగర్వంగా చెప్పుకోగలమని, పార్టీ సభ్యత్వంలో నిర్మాణంలో పెరుగుదల [illegible] దేశ రాజకీయ పరిణామాలపై ప్రభావాన్ని [illegible] శక్తి సాధించుకున్నదని తెలిపారు.

అభివృద్ధి నిరోధక శక్తులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుని [illegible] కమ్యూనిస్టుపార్టీ [illegible] చేసి, అన్ని ప్రజాతంత్ర శక్తులను [illegible]

ఈ రాష్ట్రంలో [illegible]

[illegible]

భారతదేశంలో [illegible] కమ్యూనిస్టుపార్టీ [illegible]

అనురక్తితో గౌరవంతో గమనిస్తున్నాయని, అందువల్లనే ఇంత పెద్దసంఖ్యలో సౌహార్ద ప్రతినిధులు మహాసభకు వస్తున్నారని తెలిపారు.

అనేకదేశాలలోని కమ్యూనిస్టేతర విప్లవ పార్టీలుకూడా మన మహాసభకు సౌహార్ద ప్రతినిధులను పంపాలన్న ఉత్సాహం వెల్లడించాయని, అయితే కమ్యూనిస్టుపార్టీలను మాత్రమే ఆహ్వానించడం మన సాంప్రదాయం కావడంతో వారిని మనం ఆహ్వానించలేదని శ్రీ రాజశేఖర్ తెలిపారు.

అలెండీ హాల్

మహాసభ ప్రతినిధుల సమావేశం జరిగే పెండాల్‌కు చిలీలో ఫాసిస్టుశక్తులచే హత్యచేయబడిన అధ్యక్షులు సాల్వడార్ అలెండీ పేరును పెట్టాలని నిర్ణయించినట్లు హర్షధ్వానాలమధ్య శ్రీ రాజశేఖర్ తెలిపారు. ఇక్కడ జరిగిన 6 వ మహాసభ నగరానికి కాంగో నాయకుడు లుముంబా పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

పామిదత్ మైదాన్

మహాసభ ముగింపురోజున చారిత్రాత్మక బహిరంగసభ జరిగే మైదానానికి భారత కమ్యూనిస్టు ఉద్యమానికి గురుతుల్యుడైన బ్రిటిషు కమ్యూనిస్టు నాయకుడు రజనీ పామీదత్ పేరు పెట్టాలని నిర్ణయించినట్లు కూడా ఆయన తెలిపారు.

పట్నంలో పట్నం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జనవరి 17

విజయవాడపట్టణంలో మరో పట్టణం వెలసిల్లుతున్నది. భారత కమ్యూనిస్టు పార్టీ పదవ మహాసభ ప్రాంగణమైన ‘భవానీసేన్‌నగర్’ అది.

మున్సిపల్ స్టేడియం గ్రౌండ్స్‌లో నిర్మాణమవుతున్న యీ నగర్‌లో దేశం నాలుగు చెరగుల నుండి మహాసభకు వస్తున్న 1500 మంది వారంరోజుల పాటు నివసిస్తారు. వీరి అవసరాలను చూడటానికి 400 మంది వాలంటీర్లుఅన్ని వేళలా వుంటారు.

ప్రతినిధులు ఏ ఒక్కరూ దానికి బయట పట్టణానికి వెళ్ళనవసరంలేదు. విశ్రాంతి భోజనం, కాలకృత్యాలు తీర్చుకొనే సదుపాయాలు ఏర్పాటవుతాయి. [illegible] షాపు, లాండ్రీ, చిన్న [illegible] షాపు, కొన్ని కాఫీ హోటల్స్ వెలవనున్నాయి.

అన్ని భాషలు మాట్లాడే ప్రతినిధులకు ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ, మలయాళం తమిళ, తెలుగు పత్రికలు ప్రతిరోజుల పాటు లభ్యం కాగలవు.

ఢిల్లీ, బొంబాయి తదితర పట్టణాల నుండే గాక విదేశాలనుండికూడా వచ్చే ప్రతినిధులకు యీ “భవానీసేన్” నగరంనుండే వార్తలు పంపటానికి టెలెక్స్, టెలిఫోన్, పోస్టల్ సౌకర్యాలు ఏర్పాటవుతున్నాయి.

శ్రీ తమ్మారెడ్డి విజ్ఞప్తి

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభకు హాజరుకానున్న ప్రతినిధులకు, ఫిబ్రవరి 2న జరుగనున్న ప్రజా ప్రదర్శనలో పాల్గొనే వారికి ఆతిథ్యం [illegible] విజ్ఞప్తి చేశారు.

[illegible]

[illegible]

మంచినీరు, ఫుడ్‌పాకెట్స్ యివ్వవలసిందిగా అతిథులను ఆదరించటానికి పేరుగొన్న విజయవాడ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మహాసభ జరిగే వారంరోజులపాటు ‘భవానీ సేన్ నగర్’కు ఎదురుగావున్న స్థలంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. తెలుగు సంస్కృతిని తెలిపే కూచిపూడి ఉషాపరిణయం, కోరాడ భరతనాట్యంతోపాటు ఆధునిక ప్రదర్శనలు వుంటాయి. [illegible] కళాకారిణి [illegible] కథక్ నృత్యం, పంజాబ్‌వారి [illegible], బెంగాల్, మణిపురి, తెలుగుదేశ జానపద నృత్యాలు వుంటాయి. ప్రజానీకం వీటిని ఉచితంగా తిలకించవచ్చు.

ఒకే గ్రామంనుండి రు. 50 వేలు

మహాసభ సందర్భంగా పార్టీ నిధి వసూళ్ళ కార్యక్రమాన్ని వివరించారు. [illegible] వేలూరు గ్రామంనుండి రు. 50 వేలు వసూలు చేయటానికి నిర్ణయించారన్నారు. కమ్యూనిస్టుపార్టీ పట్ల ప్రజల అభిమానానికి యిది ఒక ఉదాహరణ మాత్రమే నన్నారు. కమ్యూనిస్టు పార్టీపట్ల 1942, 48 నాటి ఉత్సాహం ప్రజానీకంలో కన్పిస్తున్నదన్నారు. పార్టీ నిధి లక్ష్యాన్ని అధిగమించగలమన్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ వసూళ్ళ కార్యక్రమాన్ని వివరించారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ యం. వి. యస్. కపర్ది ‘భవానీ సేన్’ నగర్ నిర్మాణ వివరాలను వెల్లడించారు. మృతవీరుల స్మారకంగా ఒక శిల్పాన్ని నెలకొల్పుతామని, దేశం నాలుగు మూలల నుండి వస్తున్న ‘ఎర్ర జండా’ అను ప్రతిష్ఠిస్తామని తెలిపారు.

భవానీసేన్ నగర్ అందంగా ఆర్భాటం లేకుండా వుండగలదన్నారు. తక్కువ వ్యవధిలో ఎక్కువ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నామంటే పార్టీ సభ్యులు, సానుభూతిపరుల ఉత్సాహం పట్టుదలలే కారణమన్నారు.

ఇంద్రకీలాద్రిపై ఎర్రజండా

విజయవాడ, జనవరి 17

భారత కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభ సందర్భంగా యీ నెల 19 సాయంత్రం ఇంద్రకీలాద్రి పర్వతంపై ఎర్రజండా స్థాపించబడును.

అమ్మవారి గుడివద్ద కీ॥శే॥ కనకయ్య, అప్పారావులు మృతిచెందిన స్థలమునుండి ఎర్రజెండా ఊరేగింపు ప్రారంభమవుతుందని, ప్రజలు విరివిగా పాల్గొనాలని పట్టణ సమితి 4వ వార్డు కమిటీ విజ్ఞప్తి చేసింది.

పేరుమోసిన దొంగల ముఠా పట్టివేత

బొంబాయి, జనవరి 17

గత ఏడాదికాలంగా, సూరత్, నవసారి, అంకలేశ్వర్ వగైరా పట్టణాల్లో అనేక ఇళ్ళను దోచుకొన్న పెద్ద మొత్తాలు దొంగిలించిన దొంగలముఠాను పట్టుకున్నామని బొంబాయి క్రైంబ్రాంచ్ పోలీసులు నేడిక్కడ ప్రకటించారు.

[illegible]

[illegible]

భారత కమ్యూనిస్టు పార్టీ 10వ మహాసభ సన్నాహాలు

విజయవాడ

హైదరాబాద్‌లో రు. 15 వేలు వసూలు

హైదరాబాదు, జనవరి 18

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభకు, పార్టీ నిధికిగాను హైదరాబాదు నగర కమ్యూనిస్టుసమితి రు. 40 వేలు సేకరించాలని నిర్ణయించింది. దానికిగాను రు. 15 వేలు యిదివరకే వసూలైనాయి. రు. 30 వేలకు వాగ్దానాలు [illegible].

నగరంలో నిధుల సేకరణకుగాను ప్రముఖ కమ్యూనిస్టునాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి, నగర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ అమలోక్‌రామ్, నగరపార్టీ నాయకులు నిర్విరామంగా కృషిచేస్తున్నారు. యువజన విద్యార్థి దళాలు యువ మహిళా దళం పార్టీనిధి సేకరణకై ప్రచార కార్యక్రమానికై నగరంలోని కార్మిక, [illegible] కాలనీలకు యింటింటికి వెళుతున్నారు.

కార్మికసంఘాలు ప్రతి కార్మికునివద్దకు ఫ్యాక్టరీల దగ్గరకు వెళ్ళి మహాసభ [illegible] విజ్ఞప్తిచేస్తూ విరాళాలసేకరణ కావిస్తున్నారు.

25 వేల నిధికి రేపల్లె తాలూకాలో నిర్ణయం

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా కమ్యూనిస్టుపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీ యార్లగడ్డ సీతారామయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశములో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, యువజన నాయకులు స్టాలిన్‌బాబు మాట్లాడారు. అంతవరకు జరిగిన కార్యక్రమము తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ మేకా నాగకోటేశ్వరరావు వివరించారు. తర్వాత వివిధ గ్రామాల నుండి కోటాలు తీసుకొని తాలూకాలో 25 వేల నిధి వసూలు చేయాలని నిర్ణయం చేశారు. టౌనులో వార్డులవారీగా కూపన్లు అమ్మకము గ్రామాల వారీగా కూపన్ల అమ్మకము కార్యక్రమం తీసుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం 4000 చేర్పించాలని, రైతాంగ సభ్యత్వం 2000 చేర్పించాలని కోటాలు నిర్ణయించుకొన్నారు.

పెదరావూరులో బహిరంగసభ

తెనాలి తాలూకా పెదరావూరు గ్రామములో బహిరంగసభ జరిగింది.

వెయ్యిమందికిపైగా ప్రజలు హాజరైన యీ సభకు గ్రామ కమ్యూనిస్టు నాయకులు శ్రీ షేక్ హనీఫ్ అధ్యక్షత వహించారు.

ఈ సభలో ప్రదేశ్ మహిళా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి, జిల్లా మహిళా సంఘ కార్యదర్శిని శ్రీమతి గుమ్మడి రాజేశ్వరి ప్రసంగించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ [illegible] సాంబశివరావు తాలూకాలో జరుగుచున్న మహాసభ ప్రచారం మొదలగు కార్యక్రమాలను గురించి వివరించారు.

సైకిల్ ర్యాలీ

చిలకలూరిపేట ఏరియా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన సైకిల్‌ర్యాలీ 7, 8 తేదీలలో జరిగినది. వేలూరు, గణపవరం గ్రామాల పార్టీ కార్యకర్తలు 35 మంది వేలూరు నుండి బయలుదేరి 16 గ్రామాలలో మహాసభనుగురించి గ్రామాలలో గ్రూపు మీటింగులు పెట్టినారు. కమ్యూనిస్టుపార్టీ విధానం పట్ల గ్రామాలలో ప్రజలు ఆసక్తితో విన్నారు. ఏరియా కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి [illegible] వేలూరు గ్రామ కమిటీ మెంబరు, పఠాన్ దరియాఖాను, వేలూరు యువజన నాయకులు కందిమళ్ళ సాంబయ్యలు నాయకత్వం వహించారు. ఏరియా కమిటీ కార్యదర్శి శ్రీ కరణం నరసింహారావు ఏరియా కమిటీ మెంబరు శ్రీ వంగి [illegible] సుబ్బారావు పాల్గొన్నారు.

అవిటి భిక్షగాని ఔదార్యం

ఈ నెల 8 వ తేదీ తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో పార్టీ కార్యకర్తలు 10 వ మహాసభ ప్రాముఖ్యతను వివరిస్తూ విరాళాలు వసూలు చేస్తుండగా ఓ చిన్న ఒక రెండుకాళ్ళులేని భిక్షగాడు పార్టీ కార్యకర్తలనుపిలిచితనవద్దరెండురూపాయలువిరాళంగా తీసుకోవాలని ఇవ్వడం జరిగింది. వారు అతని ఆదాయానికి [illegible] మాత్రం తీసుకొని ఒక రూపాయిని కార్యకర్తలు తిరిగిఇవ్వడంజరిగింది. అతనుఆరెండు రూపాయలు ఒక నెల రోజులపాటు భిక్షమెత్తినదానిలోనుండి మిగుల్చుకొన్న మొత్తం సొమ్ము అతని [illegible] కొన్న అతని మూట విప్పి అదిచ్చి ఇవ్వబోతుంటే కార్యకర్తలు ఆనందబాష్పాలు రాల్చి ఎంతో ఉత్తేజం పొందడం జరిగింది.

చీరాలలో రు. 6 వేలు వసూలు

చీరాల తాలూకాలో యిప్పటి వరకు మొత్తం రు. 6 వేల నిధి వసూలుచేసినట్లు 10 వ తేదీన జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కార్యదర్శి శ్రీ [illegible] గోపీనాథం తెలియజేశారు.

తాలూకాలో మరో రు. 4 వేలసమీకరణకు అవకాశమున్నదని శ్రీ గోపీనాథం తెలిపారు. ఈ సమావేశానికి శ్రీ [illegible] అధ్యక్షత వహించారు.

సమావేశంలో జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ [illegible] శ్రీరాములు ప్రసంగిస్తూ పార్టీ నిధి వసూలు కార్యక్రమాన్ని మరింత చురుకుగా నిర్వహించాలని కోరారు.

గిరిప్రసాద్ పర్యటన కార్యక్రమం

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల్ల గిరిప్రసాద్ పర్యటన కార్యక్రమం యీ క్రింది విధంగా వుంటుంది:

22.1.75 [illegible] తాలూకా [illegible]పల్లిలో స్మృతివీరుల స్మారకసభ

24.1.75 రాజమండ్రి బహిరంగసభ

25.1.75 తెనాలి బహిరంగసభ.

బందరులో ఒక్కరోజే రు. 4 వేలు వసూలు

మచిలీపట్నం, జనవరి 18

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభకు బందరులో నేడు ఒక్క రోజే రు. 4000 వసూలుచేయగా మరో రు 5000 వాగ్దానాలు వచ్చాయి.

జిల్లాకమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు నాయకత్వాన శ్రీయుతులు చదలవాడ చంద్రశేఖరరావు మెట్ల వీరయ్య, పామర్తి సుబ్బారావు, ఎం రామారావు, కొట్టపల్లి పాపయ్య, వి. బాబు, యస్. రామచంద్రరావు, ఆర్. వి. అప్పారావు కుందేటి సుబ్బారావుల దళం యీ మొత్తాన్ని వసూలు చేసినది

విరాళాలు యీ క్రింది విధంగా అందాయి.

శ్రీయుతులు కాపూరి సిద్ధిరామయ్య రు. 1116, డాక్టరు కుప్పా వెంకటరామ శాస్త్రి 1116, డా॥ యం. ఎ పద్మనాభరావు 1116, కాపూరి రాజారావు 1116 పోలవరపు వెంకటేశ్వరరావు 500, బి. వి శాస్త్రి 500, రామినేని పిచ్చయ్య 500, దేసు వెంకటసుబ్బారావు 216, బొండాడ రామకృష్ణ అండ్ బ్రదర్స్ 200, చలమలశెట్టి నాంచారయ్య రు. 116 తాతా సుబ్బారావు రు. 116, ముసునూరి జగన్నాధరావు రు. 116, కొల్లి సుబ్బారావు రు. 116, మద్దుల [illegible] రు. 116, ఎన్. బలరామమూర్తి రు. 116, గుంటల పాండురంగరావు రు. 50, శ్రీ వి హౌస్, రాజారావు రు. 58 మొత్తం రు. 7200

అలాగే శ్రీ మోదుమూడి రామారావు శ్రీ బి. నాగరాజు నాయకత్వాన గల దళం మొత్తం 810 రు వసూలు చేసింది. శ్రీయుతులు నూతలపాటి భీమారావు రు. 240, మండవ ఉదయ భాస్కరరావు రు. 100, కె. యస్. యాన్. మూర్తి రు. 25 హనుమంతరావు 20 [illegible] 10లు యిచ్చారు.

శ్రీమతి యం. లక్ష్మీదేవి, మెట్ల జగదాంబ, శ్రీమతి కృష్ణవేణి ప. మహిళా దళం కూపన్ల ద్వారా రు. 318 వసూలుచేశారు.

శ్రీయుతులు పామర్తి సుబ్బారావు రామచంద్రరావు, దాసు నరసింహారావుల దళం కూపన్ల ద్వారా ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీలో రు. 350 లు వసూలు చేసింది

శ్రీయుతులు కుందేటి సుబ్బారావు [illegible] సాంబరావుల దళం మొత్తం రు. 883 వసూలు చేసింది.

శ్రీయుతులు [illegible] శేషగిరిరావు 116, టి. సూర్యనారాయణ అండ్ కంపెనీ 116, [illegible] 116, [illegible] 116. [illegible] 25, [illegible] 20, [illegible] రు. 25.

ఒక్కరోజు సరిపడ పచ్చిమిర్చి సరఫరా

మహాసభకు తేలప్రోలు గ్రామానికి చెందిన శ్రీ వీమిరెడ్డి అంజిరెడ్డి ఒకరోజు సరిపడ పచ్చిమిర్చి యిచ్చుటకు వాగ్దానం చేశారు.

[illegible] గ్రామంలో రు. 1500 నిధి వసూలు

[illegible] తాలూకా [illegible] గ్రామంలో రు. 1500 పార్టీ నిధిని వసూలు చేశారు.

తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ సూర్యదేవర నాగేశ్వరరావు, తాలూకా కార్యవర్గ సభ్యులు శ్రీ దాసరి అంకమ్మరావు [illegible] రాధాకృష్ణమూర్తి నాయకత్వం క్రింద మొత్తం 60 మంది యువజన కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి కూపన్ల ద్వారా రు. 600 లు, రశీదుల ద్వారా రు. 900 లు వసూలుచేశారు.

నిమ్మగడ్డ వ్యవసాయ కార్మిక పేటలో

నిమ్మగడ్డ వ్యవసాయ కార్మిక పేటలో శ్రీ [illegible] రాను [illegible] నాయకత్వాన [illegible] ప్రాధాన్యతను [illegible] రు 450 లు [illegible]

14 వ తేదీన శ్రీ [illegible] అధ్యక్షతన జరిగిన [illegible] తాలూకా కమ్యూనిస్టు సమితి [illegible] కార్యదర్శి శ్రీ [illegible]

ఈ [illegible] 116 [illegible] రు 10. [illegible] రు. 15 [illegible]

[illegible] గ్రామంలో రు. 400 నిధి

[illegible] జిల్లా [illegible] తాలూకా [illegible] రు. 400 [illegible] అయినది.

తాలూకా పార్టీ [illegible] కార్యదర్శి శ్రీ [illegible] కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

మహాసభకు ప్రజా తోడ్పాటు

వేమూరు సభలో శ్రీకృష్ణ విజ్ఞప్తి

ప్రజల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి పోరాడుతున్న భారత కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభకు ప్రజలు పూర్తిగా తోడ్పాటు నివ్వాలని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

గుంటూరుజిల్లా తెనాలితాలూకా వేమూరు గ్రామంలో జనవరి 12న రాత్రి జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ దేశంలో ప్రస్తుత సమస్యలను ఎదుర్కొనేందుకు బలమైన ప్రజా ఉద్యమాలే మార్గమని స్పష్టంచేశారు.

గ్రామ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ షేక్ [illegible] మొదట బహిరంగసభ ప్రాధాన్యత వివరించారు. తాలూకా రైతుసంఘం కార్యదర్శి శ్రీ [illegible] అధ్యక్షత వహించారు. సభలో గుంటూరుజిల్లా పార్టీ సహాయకార్యదర్శి శ్రీ [illegible] ప్రసంగించారు.

[illegible] శ్రీకృష్ణ [illegible]

[illegible]

అని శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

వాలంటీర్ల ప్రదర్శన

బహిరంగసభకు ముందు 40 మంది యువజన వాలంటీర్లు జరిపిన ప్రదర్శన రైతువ్యవసాయ కార్మికులలో నూతనోత్తేజాన్నిచ్చింది.

సైకిల్ యాత్ర

బహిరంగసభతరువాత 30 మంది కార్యకర్తలు [illegible] సైకిళ్ళపై గ్రామాలలో ప్రచారం చేసారు.

చదలవాడ గ్రామంనుండి శ్రీయుతులు ముద్దాభక్తుని సుబ్బారావు, చందు వెంకటాద్రి, చందు వీరరాఘవయ్య, చంద్రశేఖరరావుల నాయకత్వాన [illegible] గ్రామాలలో ప్రచారం [illegible]

వేమూరు గ్రామంనుండి 30 మంది [illegible] గ్రామాలలో ప్రచారంచేసి తిరిగి గ్రామానికి [illegible]

బహిరంగసభ అనంతరం [illegible] ప్రదర్శించబడింది.

'బలిపీఠం' చిత్రంలో శోభన్‌బాబు, శారద

"బలిపీఠం"

ప్రమాద వశాత్తు ఏటిలో పడి ప్రవాహంలో కొట్టుకుపోతున్న వ్యక్తి ఆసరా కోసం, ఆపద నుండి బయట పడటం కోసం ఎదురుపడ్డ దుంగనో, వనికి మాలిన చెట్టు కొమ్మనో ... అభయం ఇచ్చువానిని [illegible] ఆశ్రయంగా పట్టుకోక మానడు. ఆ ఆసరాతో ఒడ్డుకు చేరిన వ్యక్తి ఒడ్డెక్కిన తర్వాత ఆ దుంగ కృతజ్ఞతా భావంతో ఆ వస్తువుకో, శివానికో పూజలు చేస్తూ కూర్చోవాలని ఎవరూ అనరు. కానీ... "ఛస్...అది ఇంతేకదా" అని యీసడించడంలోనే మనుష్యుల విలువలు బయట పడతాయి.

అంతేకాదు. హోదాలో వున్న మనుష్యులైతే కులంలోనూ, మతంలోనూ ప్రమేయం లేకుండా మర్యాదలు జరిపే మనం సామాన్యుల దగ్గర కొచ్చేటప్పటికి అన్ని లోసుగులూ ఎంచిగాని మాటాడం. ఇది సహజం, నేనూ మనం అంటాం మనచుట్టూ మసలుతున్న మనుషుల రోజువారి సంగతి. ఇదే పాపం అనుకుంటాం, సమాజం అనుకుందాం. ఈ తప్పును విలువలతోనే విశ్వం మర్దనలా, సంఘర్షణలా వీటిని బాహాటంగా సమగ్రంగా చర్చించిన ఇతివృత్తం బలిపీఠం నవల. అఖిలాంధ్ర పాఠకలోకానికి సుపరిచితమైన మహత్తర కావ్యం.

సహజమైన యీ గాధను మరింత వాస్తవిక దృశ్యకావ్యంగా రూపొందించడమే రవిశంకర్ ఆర్ట్‌పిక్చర్స్ చేస్తున్న కృషి. పన్నెండురీళ్ళకుపైగా ఈస్ట్‌మన్ కలర్‌లో ఇప్పటికి తయారైన యీ చిత్రం అతి త్వరలోనే పూర్తి మెరుగులు దిద్దుకుని విడుదలకు సిద్ధం కాబోతూంది.

నటవర్గం: శోభన్‌బాబు, శారద, రాజబాబు, అల్లు రామలింగయ్య, [illegible], హేమలత, రోజారమణి, బేబీరోహిణి, బేబీరాణి.

అతిథి నటవర్గం [illegible] శ్రీవిద్య, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, ముక్కామల వగైరా.

శ్రీ ముప్పలనేని శేషగిరిరావు సమర్పిస్తున్న యీ చిత్రానికి నిర్మాత శ్రీ వై. [illegible] స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీ దాసరి నారాయణరావు; సంగీతం: శ్రీ చక్రవర్తి, కెమెరా: శ్రీ పి. ఎస్. ఆర్. చౌదరి, కూర్పు కె. సత్యం, విడుదల అనిల్ ప్రకాష్ ఎంటర్ ప్రైజెస్.

"భాగస్తులు"

ధని అదృష్టమే ఉన్నా వాడు శ్రీ మూర్తిలోని ఓటమి వ్యక్తి, పట్టుదల, త్యాగ నిరతిని, అపూర్వంగా చిత్రించిన కుటుంబ గాథా చిత్రం 'భాగస్తులు'. ప్రసిద్ధ సంగీత దర్శకులు శ్రీ యస్. పి. కోదండపాణి సంగీత రచన చేసిన తుది చిత్రం ఇది. కోదండపాణి రచన చేసిన ఆయుదుపాటలూ రికార్డుల రూపంలో విడుదలై అప్పుడే బహుళ ప్రజాదరణ పొందుతున్నాయి.

కొత్త రకపు పాత్రలో యీ చిత్రంలో జీవించిన నాగభూషణం. తన నటజీవితంలో మెరుగుగా నిలిచిపోయే పాత్రలో లీనమైపోయిన జయంతి. సత్యం పాత్రలో మరపురాని నటనను ప్రదర్శించిన సత్యనారాయణ. అన్ని లెక్కలలోనూ [illegible] గయ్యాళి. ఇంకా ఈ చిత్రంలో మోహన్, రాజబాబు, జయసుధ, కె. విజయ, [illegible] పాత్రలో మిమ్ము మెప్పించనున్నారు.

నిర్మాతలు [illegible] ; దర్శకత్వం : [illegible] భీమ్‌సింగ్, ఛాయాగ్రహణం : [illegible], [illegible]. మాటలు : [illegible] రాజా, దాశరథి, [illegible] ఎడిటింగ్: [illegible] రాజా, [illegible] విడుదల : [illegible].

'భాగస్తులు' చిత్రంలో జయసుధ, కె. విజయ, సత్యనారాయణ

"అభిమానవతి"

శ్రీమూర్తి ప్రొడక్షన్స్ వారి ద్వితీయ చిత్రం "అభిమానవతి" శ్రీ దూర్గి దర్శకత్వంలో నిర్మాణం పూర్తిచేసుకొని విడుదలకు తుదిమెరుగులు దిద్దుకుంటున్నది.

ఒక 'స్త్రీ' ప్రేమకోసం తనను తాను బలిదానం చేసుకోవాలికి సిద్ధపడింది, అవమానాలు ఎదురైనా, అభిమానం చెన్నతిన్నా మమతల్ని పెంచుకుంటూ ఆత్మాభిమానంతో నిలిచి, వంచన చేసిన విధికి, సమాజానికి ఎదురు తిరిగి తుదకు తన లక్ష్యాన్ని సిద్ధింపజేసింది, స్త్రీ అబలగాదు, సబలవిని నిరూపించింది.

మరో స్త్రీ తన్నకొడుకుపై ఎనలేని ప్రేమతో అతని జీవితంలోనే ఆరవిచిచ్చు రగిల్చింది. కొడుకు తనకు దూరమైపోతాడేమోనన్న భయంతో కోడలుపై అసూయను, ద్వేషాన్ని పెంచుకొని అమానుషానికి పాల్పడింది. కోడలును కొడుకుకు దూరంచేసి కొడుకును మనుగాంతిని కరువుచేసి తనను తాను వంచన చేసుకుంది

ఈ విభిన్న పాత్రల సంఘర్షణే 'అభిమానవతి'.

ఈ చిత్రంలో అభిమానవతిగా, కరుణామూర్తిగా, త్యాగమూర్తిగా నేటి నటి వాణిశ్రీ, అసూయా మూర్తిగా, ద్వేషాగ్ని మాతృమమతకన్నకొడుకుపై వల్ల మారిన మమకారంతో అతడి జీవితాన్ని ధ్వంసం చేసిన అమానుషమూర్తియైన తల్లిగా [illegible]. శరత్‌బాబు తన పాత్రలో జీవిస్తూ నటించారు.

'అభిమానవతి' చిత్రంలో

శరత్‌బాబు, వాణిశ్రీ

లంబాడోళ్ళరాందాసు

రామవిజేతా ఫిలింస్‌వారు డా॥ కొంపాటి గంగాధరరావు రచించిన "లంబాడోళ్ళ రాందాసు" నవల హక్కులను తీసుకుని చిత్రంగా రూపొందిస్తున్నారు.

ఈ నవలను ఆధారం చేసుకుని బర్కు శ్రీ పాలగుమ్మి పద్మరాజు ... చేశారు. ఈ "లంబాడోళ్ళ రాందాసు"ను చిత్రీకరించేందుకు [illegible] కృషి చేస్తున్నారు. హృదయవిదారకమయిన [illegible] పొందుపరుస్తున్నారు.

స్క్రిప్టు పని పూర్తి అయింది. షూటింగ్ షెడ్యూల్స్ వేస్తున్నారు. ఈ [illegible] తారాగణం ఎప్పికి కూడా పూర్తి చేస్తారు

ఆంధ్రప్రదేశంలోని ప్రకృతి [illegible] మని ఆ ప్రాంతాల్లో, [illegible] కోలా [illegible] చిత్రించాలని నిర్మాతలు ప్రణాళికను ఏర్పాట్లు రూపొందిస్తున్నారు.

"జమీందారుగారి అమ్మాయి" చిత్రంలో శారద, రంగనాథ్

సినిమా

పండంటి సంసారం

జనవరి 23 విడుదల

శతదినోత్సవ చిత్రం అత్తమ్మ కొడుకు, రజతోత్సవ చిత్రం [illegible] నిర్మించిన నందిని పిక్చర్స్ వారు తమ తృతీయ కానుకగా సావిత్రి, సుజాత, [illegible], మణిమాల, రమాప్రభ, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, రాజబాబు, శ్రీధర్, రావుగోపాలరావు ముఖ్యపాత్రలు నటించగా నిర్మించిన ఒక్కసారి కుటుంబ గాథా చిత్రం పండంటి సంసారం. దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి. సంగీతం కె. వి. మహాదేవన్. ఈ చిత్రాన్ని తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో విజయసారథి ఫిలింస్, కృష్ణా గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో శ్రీ కుమారస్వామి పిక్చర్స్ జనవరి 23 న ఉదయం ఆటతో విడుదల చేస్తున్నారు.

వైజయంతి మూవీస్ వద్దచిత్రం ప్రారంభం

యువ నిర్మాత సి. అశ్వనీదత్, యువ దర్శకుడు దాసయ్య దర్శకత్వంలో వైజయంతి మూవీస్ పతాకం నిర్మిస్తున్న [illegible] చిత్రానికి జనవరి ఆరవ తేదీన వాహినీ మొదటి ఫ్లోర్లో ప్రారంభోత్సవం జరిగింది

శ్రీ నందమూరి త్రివిక్రమరావు స్విచ్ ఆన్ చేయగా, శ్రీ బి. శివరామకృష్ణయ్య (లక్ష్మీఫిలిమ్స్) క్లాప్ కొట్టారు. ఎన్. టి. రామారావు పై తొలిషాట్ చిత్రీకరించబడింది. [illegible]: కె. ఎస్. ప్రకాశరావు. వి. బి. రాజేంద్రప్రసాద్, కె. రాఘవేంద్రరావు [illegible] రామారావు వి. ఎస్. రావు, [illegible], నిర్మాతలు. [illegible], ఎ. ఎల్. కుమార్, ఎం. ఎస్. రెడ్డి, తమ్మారెడ్డి కృష్ణమూర్తి, పొట్లూరి వెంకట నారాయణ, ఎస్. ఎస్. మూర్తి, చలసాని గోపి మున్నగు ప్రముఖులు విచ్చేసి పిర్మాతకు శుభాకాంక్ష అందజేశారు.

అప్రాంతంలో చుట్టూ గుడి వెనకే వున్నాయి. అక్కడవున్న మనుషులు పేద వారే అయినా మనసులు చాలా గొప్పవి. అందులో వాణిశ్రీ, రాజబాబు కూడా వున్నారు. వారందరి మధ్య చిన్నప్పటి చెండుల్లో అందాన్నంతా తనసొత్తు చేసుకున్న ఎన్. టి రామారావు వున్నారు. అకూలి ప్రజలంతా అయననం.

"ఎంత వాడి వెంత వాడివయ్యా వరో బంగారు సామి"

అంటూ ఉత్సాహంతో పరవళ్లు తొక్కుతూ పాడసాగారు. ప్రారంభోత్సవం నాడు చిత్రీకరించిన యీ పాటలో ఎన్. టి. రామారావు వాణిశ్రీ, రాజబాబు మరికొందరు జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు.

పొద్దుల కథలు విన్నంగా, పరికొత్త తరహాలో, సరసమైన పాత్రలతో నిర్మింపబడుతున్న యీ చిత్రంలో యింకా జగ్గయ్య, సత్యనారాయణ, కాంతారావు, అల్లు రామలింగయ్య మున్నగువారు నటిస్తున్నారు. మాటలు అప్పుర, పాటలు ఆత్రేయ, సంగీతం కె. వి. మహాదేవన్, ఫొటోగ్రఫీ ఎస్. వెంకటరత్నం, కళ ఎస్. కృష్ణారావు, కూర్పు ఎ. సంజీవి, దర్శకత్వం కె దాసయ్య, నిర్మాత చలసాని అశ్వనీదత్, విడుదల లక్ష్మీ ఫిలిమ్స్.

"పండంటి సంసారం" చిత్రంలో మణిమాల, సత్యనారాయణ

'అమ్మాయిల శపథం' చిత్రంలో హలం

చిత్రసమీక్ష :

పాకెట్‌మార్

శంకర్ పెద్ద పాకెట్ మార్ గాడు. జేబులు కొట్టడమేగాదు మెడలు కూడా [illegible] ఖాళీచేస్తాడు అంతేగాదు పెద్ద 'ఆవారా'గాడు ఎవరిని ఎక్కడ కొట్టాలో అక్కడెలా కొట్టగలడు. పైకి కనిపించే జేబులేగాదు మనిషికి కనిపించనిమనసుల్ని కూడా మన్నా కొట్టగలడు

